క్లుప్తంగా

నేడు జెడ్పీ సమావేశం

కాకినాడ సిటీ: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం, స్థాయీ సంఘాల సమావేశాలు శనివారం జర గనున్నాయి. ఉదయం 10.30 గంటల నుంచి జెడ్పీ కార్యాలయంలోని జీఎంసీ బాలయోగి సమావేశ మందిరంలో చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందని సీఈఓ వీవీవీఎస్ లక్ష్మణరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

24న జీపీటీలో జాబ్ మేళా

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): స్థానిక జీపీటీ కళాశాలలో ఈ నెల 24న మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని జిల్లా ఉపాధి కల్పన అధికారి జి.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో వివిధ ప్రైవేటు కంపెనీలు పదో తరగతి నుంచి ఆపైన, డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, అర్హతను బట్టి ఉద్యోగాలు కల్పిస్తాయని వివరించారు. ఆసక్తి ఉన్న వారు తమ విద్యార్హతల సర్టిఫికెట్లతో ఆ రోజు ఉదయం 9 గంటలకు కళాశాలకు రావాలని, వివరాలకు 90107 37998 మొబైల్ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

వృత్యంతర శిక్షణను వాయిదా వేయాలి

కరప: ఉపాధ్యాయులకు ఈ నెల 23 నుంచి 28వ తేదీ వరకు ఏర్పాటు చేసిన వృత్యంతర శిక్షణ తరగతులను వాయిదా వేయాలని పీఆర్‌టీయూ జిల్లా సీపీఎస్ కన్వీనర్ వాకాడ వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల చివరి వారంలో క్రిస్మస్ పండగ, స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు, డిపార్ట్‌మెంటల్ పరీక్షలు ఉన్నాయన్నారు. క్రైస్తవ ఉపాధ్యాయులకు, ఇతర ఉపాధ్యాయులకు ఎటువంటి ఆటంకం లేకుండా ఉండేందుకు శిక్షణ తరగతులు వాయిదా వేయాలన్నారు. క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి సంబరాల సందర్భంగా 2023 జూలై నెల నుంచి రావాల్సిన మధ్యంతర భృతి చెల్లించాలన్నారు. పెండింగ్ డీఏలు విడుదల చేయాలన్నారు. డీఎస్సీ-2003 వారికి సాంకేతికంగా అందాల్సిన పాత పెన్షన్ మంజూరు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ రూపొందించి, కారుణ్య నియామకాలు చేపట్టాలని పీఆర్టీయూ పక్షాన జిల్లా కన్వీనర్ వెంకటరమణ డిమాండ్ చేశారు.

'విజన్' సేవలు అభినందనీయం



నిత్యావసరాలు అందజేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

కాకినాడ రూరల్: నిరుపేదలకు, ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు కాకినాడ విజన్ లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని లయన్స్ జోనల్ చైర్మన్ ఓం నమశ్శివాయ పేర్కొన్నారు. కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేటలోని అడబాల ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం ఆ క్లబ్ కాకినాడ విజన్ సభ్యురాలు శంకరి సమకూర్చిన నిత్యావసరాల సరుకులను ఆయన పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షురాలు ఎంవీఎస్ఎల్ ప్రసూన, శ్రీదేవి, శ్రీవాణి, మీనాక్షి, ప్రసాద్‌నాయుడు, చింతపల్లి సుబ్బారావు, అడబాల రత్నప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముసాలమ్మ జాతరకు రాట ముహూర్తం



రాటముహూర్తంలో పాల్గొన్న మహిళలు, గ్రామస్తులు

కాకినాడ రూరల్: మండలంలోని ఇంద్రపాలెం గ్రామదేవత ముసాలమ్మతల్లి జాతర మహోత్సవానికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంద్రపాలెంలోని ముసాలమ్మతల్లి ఆలయం వద్ద శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొని పందిరిరాట ముహూర్తం చేశారు. ముందుగా ఆలయంలోని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజాదికాలు నిర్వహించారు.

ప్రభు రాకకు సమాయత్తం

- ప్రధాన కూడళ్లలో శుభాకాంక్షలు తెలియజేస్తూ భారీ ఫ్లెక్సీలు, స్టార్లు
- జోరందుకున్న క్రిస్మస్ సామగ్రి విక్రయాలు
- ముస్తాబైన చర్చిలు, క్రైస్తవుల నివాసాలు
- పేదలకు క్రిస్మస్ కానుకగా దుస్తులు, వస్తువుల అందజేత
- ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్ పండగకు విక్రయానికి సిద్ధంగా ఉంచిన స్టార్‌లు



క్రిస్మస్ పండుగకు అమ్మకానికి సిద్ధంగా ఉంచిన స్టార్‌లు

కాకినాడ సిటీ: క్రైస్తవులకు అతి పెద్ద పండుగ క్రిస్మస్. ప్రపంచ వ్యాప్తంగా ఒకే తేదీ ఒకే సమయంలో అత్యధికులు జరుపుకొనే వేడుక. క్రీస్తు జన్మ వృత్తాంతానికి చిహ్నంగా ఏటా డిసెంబర్ 25న క్రైస్తవులు, విశ్వాసులు ఈ పర్వదినాన్ని నిర్వస్తారు. ఇప్పటికే జిల్లాలోని పట్టణాలు, గ్రామాల్లో క్రిస్మస్ సందడి మొదలైంది. ఈ సందర్భంగా చర్చిలు, ప్రార్థన మందిరాల్లో నెలరోజుల ముందు నుంచే ప్రత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయి. సెమీ క్రిస్మస్ పేరిట క్రైస్తవేతరులు సైతం పండగ నిర్వహిస్తూ మత సామరస్యాన్ని చాటుకుంటారు.

అలంకరణలకు ప్రాధాన్యం

ఈ వేడుకల్లో క్రైస్తవులు అలంకరణలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తారు. ఈ మేరకు అలంకరణ సామగ్రి విక్రయాలు మార్కెట్‌లో ఊపందుకున్నాయి. ఒకవైపు ముందస్తుగానే క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రధాన కూడళ్లు, చర్చిల వద్ద భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మరోవైపు క్రిస్మస్ స్టార్లు ఆకర్షిస్తున్నాయి. రంగురంగుల విద్యుత్ దీప కాంతులతో చర్చిలు కళకళలాడుతున్నాయి.

షాపుల్లో సందడి

క్రిస్మస్ పండగకు ముందుగా నెల రోజుల పాటు సాగే సెమీ క్రిస్మస్ వేడుకల్లో వినియోగించే అలంకరణల సామగ్రి కొనుగోళ్లతో షాపులు కిటకిటలాడుతున్నాయి. ఇళ్లు, చర్చిలు అలంకరించడానికి వినియోగించే వస్తువుల విక్రయాలు ఊపందుకోవడంతో మార్కెట్లన్నీ సందడిగా ఉన్నాయి. క్రిస్మస్ ట్రీ, శాంతాక్లాజ్, కీచైన్స్, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపే వివిధ రకాల వస్తువులు షాపుల్లో దొరుకుతున్నాయి. అత్యాధునిక, విద్యుత్ దీపాలతో కూడిన వస్తువులు ప్రత్యేకంగా వినియోగదారుల్ని ఆకర్షిస్తున్నాయి. నక్షత్రాలు, క్రిస్మస్ ట్రీలకు మార్కెట్లో గిరాకీ ఉంది. నక్షత్రం పరిమాణం, నాణ్యత ఆధారంగా రూ.100 నుంచి రూ. 500 వరకు విక్రయిస్తున్నారు. అలాగే విద్యుత్ కాంతులతో ఉన్న క్రిస్మస్ ట్రీ ధర రూ.600 నుంచి రూ.వెయ్యి వరకు ఉండగా, సాధారణ క్రిస్మస్ ట్రీల ధరలు రూ.వంద నుంచి రూ.600 వరకు ఉన్నాయి. ఇక బహుమతులు, చాకెట్లు, గంటలు, గాజుగోళాలు వంటి వాటిని కూడా భారీగానే కొనుగోలు చేస్తున్నారు. పిల్లల కోసం ఉపయోగించే శాంతాక్లాజ్‌ల ధర రూ.200 నుంచి రూ.1200 వరకు ఉంది.

భారీగా బహుమతుల కొనుగోళ్లు

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని కొందరు క్రైస్తవులు బహుమతులుగా పేదలకు దుస్తులు, పలు రకాల వస్తువులు అందిస్తుంటారు. దీంతో బహుమతుల కొనుగోళ్లు భారీగా జరుగుతున్నాయి. ఇప్పటికే కొందరు క్రిస్టియన్లు బహుమతులు, దుస్తులు కొనుగోలు చేసి పేదలకు అందజేస్తున్నారు. వృద్ధాశ్రమాలు, దివ్యాంగులు, అనాథలు ఉండే ఆశ్రమాలకు వెళ్లి వాటిని పంపిణీ చేస్తున్నారు. క్రిస్మస్ పండుగతో పాటు తమ పెద్దల గుర్తుగా కొందరు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని కొత్త దుస్తులు కూడా కొనుగోలు చేస్తుండటంతో మార్కెట్లో పండుగ కోలాహం నెలకొంది.

జిల్లా వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలిగా వర్ధినీడి



సుజాత

కాకినాడ రూరల్: వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా వర్ధినీడి సుజాత మరోసారి ఎంపికయ్యారు. ఆమె గతంలో పిఠాపురం మున్సిపల్ చైర్‌పర్సన్‌గా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా పనిచేశారు. ఈ సందర్భంగా సుజాత శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా పనిచేసిన తీరుకు గుర్తింపుగా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరొకసారి తనకు అవకాశం కల్పించారని ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. వెనుకబడిన వర్గాల మహిళలను ప్రోత్సహిస్తున్న ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీ అన్నారు. కష్టపడి పనిచేసిన ప్రతికార్యకర్తకు, గుర్తింపు ఇస్తున్న పార్టీ తమదే అన్నారు. జిల్లాలోని మహిళలను కూడకట్టుకుని పార్టీ పటిష్టతకు కృషిచేసి, వచ్చే ఎన్నికలలో పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకు వచ్చేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా మహిళాధ్యక్షురాలుగా తనకు మళ్లీ అవకాశం కల్పించిన అధినేత జగన్‌మోహన్ రెడ్డి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు, పిఠాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి వంగా గీత, ఇతర పార్టీ నాయకులకు మహిళలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

పొదుపుగా ఇంధన వనరుల వాడకం

- ప్రతి ఇల్లు, కార్యాలయంపై సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ ఏర్పాటు
- కలెక్టర్ షణ్మోహన్ వెల్లడి



ఇంధన పొదుపు వారోత్సవాల ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ షణ్మోహన్

కాకినాడ సిటీ: ప్రతి ఒక్కరూ సహజ ఇంధన వనరులను పొదుపుగా వాడుకోవాలని, తద్వారా భవిష్యత్ తరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల ముగింపు సందర్భంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యాన కలెక్టరేట్ నుంచి జెడ్పీ జంక్షన్, జీజీహెచ్ రోడ్డు మీదుగా బాలాజీ చెరువు జంక్షన్ వరకూ నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన శుక్రవారం ప్రారంభించారు. తొలుత ఇంధన పొదుపు వారోత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వారోత్సవాల్లో భాగంగా ఇంధన పొదుపుపై అవగాహన కార్యక్రమాలు, పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించామని అన్నారు. స్టార్ రేటింగ్ ఉన్న విద్యుత్ పరికరాలు మాత్రమే వినియోగించాలని సూచించారు. ఇళ్లల్లో ఏసీ, రిఫ్రిజిరేటర్లు, ఇతర విద్యుత్తు పరికరాలు తక్కువ కరెంటు వినియోగించేలా దృష్టి సారించాలన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా ప్రతి ఇల్లు, ప్రభుత్వ కార్యాలయంపై సోలార్ ప్యానల్ ఉండేలా విస్తృత అవగాహన కల్పించామని చెప్పారు. ఈ పథకం కింద రాయితీపై సోలార్ ప్యానల్ అందిస్తారన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద ఇంటిపై 100 చదరపు అడుగుల స్థలంలో ఒక కిలోవాట్ సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. దీనికి రూ.70 వేలు ఖర్చవుతుందని తెలిపారు. ఇందులో ప్రభుత్వం రూ.30 వేల రాయితీ ఇస్తుందన్నారు. సగటున నెలకు రూ.వెయ్యి కరెంటు బిల్లు వచ్చే ఇంటికి ఒక కిలోవాట్ సోలార్ ప్యానల్ ద్వారా రూ.330 మాత్రమే బిల్లు వస్తుందని చెప్పారు. సోలార్ ప్యానల్ ద్వారా ఏడాదికి సుమారు రూ.8 వేల వరకూ ఆదా చేసుకోవచ్చన్నారు. గ్రామాల వారీగా సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసే ఏజెన్సీలను గుర్తించామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ఈ జి.ప్రసాద్, కాకినాడ, పెద్దాపురం, జగ్గంపేట ఈఈలు ఎస్.ఉదయ్ భాస్కర్, ఎ.ప్రభాకర్, వీరభద్రరావు, ఏడీఈలు, ఏఈలు, సిబ్బంది, సీబీఎం కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

1 నుంచి భూముల మార్కెట్ విలువ పెంపు

జిల్లాలో భూముల మార్కెట్ విలువ పెంపు ప్రతిపాదనలను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నోటీసు బోర్డులు, వెబ్‌సైట్‌లో ప్రదర్శించనున్నామని కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. భూముల మార్కెట్ విలువ పెంపు ప్రతిపాదనలపై వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్‌లో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ ప్రతిపాదనలపై ఈ నెల 24వ తేదీ వరకూ ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తామన్నారు. అనంతరం మార్కెట్ ధరలకు ఈ నెల 27న తుది ఆమోదం తెలుపుతామన్నారు. తుది మార్కెట్ ధరల విలువలు వచ్చే నెల ఒకటో తేదీ నుంచి అమలులోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా పరిషత్తు సీఈఓ వీవీవీఎస్ లక్ష్మణరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీఓలు ఎస్ మల్లిబాబు, కె.శ్రీరమణి, జిల్లా రిజిస్ట్రార్ కె.ఆనందరావు, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శివరాం, మార్కెట్ వాల్యూ ఆడిట్ జిల్లా రిజిస్ట్రార్ జేయూఎస్ జయలక్ష్మి, జగ్గంపేట, పిఠాపురం, పెద్దాపురం, ప్రత్తిపాడు, సామర్లకోట, తాళ్లరేవు, తుని, సర్పవరం, కాకినాడ సబ్ రిజిస్ట్రార్లు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

సమస్యలు సత్వరం పరిష్కరించండి

- రెవెన్యూ సదస్సులలో 1233 దరఖాస్తులు
- తహసీల్దార్లతో సమీక్షలో ఆర్డీఓ మల్లిబాబు



సదస్సులో మాట్లాడుతున్న ఆర్డీవో మల్లిబాబు

కాకినాడ సిటీ: రెవెన్యూ డివిజన్‌లోని 79 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 1233 దరఖాస్తులు వచ్చినట్లు ఆర్డీవో ఎం.మల్లిబాబు తెలిపారు. శుక్రవారం సాయంత్రం కాకినాడ రెవెన్యూ డివిజన్‌లోని తహసీల్దార్లతో కాకినాడ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చిన దరఖాస్తులను ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో నమోదు చేశామన్నారు. ముఖ్యంగా భూ సరిహద్దులు, మ్యుటేషన్, మీ-సేవా ధ్రువపత్రాలు తదితర రెవెన్యూ అంశాలపై అర్జీలు వస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆర్డీవో తహసీల్దార్లను ఆదేశించారు. అదే విధంగా ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా ఓటర్ల దరఖాస్తులకు సంబంధించి ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు తదితర అంశాలపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో కార్యాలయ పరిపాలనాధికారి జీఆర్ ఠాగూర్, తహసీల్దార్లు జితేంద్ర, పి.త్రినాథరావు, సత్యనారాయణ, శివకుమార్, ఎస్ఎల్ఎన్ కుమారి, సత్యనారాయణ, చిన్నారావు, పద్మాజారెడ్డి, చంద్రశేఖరరెడ్డి, గోపాలకృష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

డోర్ డెలివరీలను సద్వినియోగం చేసుకోండి



డోర్ డెలివరీ మాసోత్సవాల వాల్ పోస్టర్లను ప్రారంభిస్తున్న జిల్లా ప్రజా రవాణాధికారి శ్రీనివాసరావు

- జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసరావు
- ఆర్టీసీలో మాసోత్సవాల ప్రారంభం

కాకినాడ సిటీ: రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 20వ తేదీ శుక్రవారం నుంచి జనవరి 19 వరకు జరుగుతున్న ఏపీఎస్ ఆర్టీసీ డోర్ డెలివరీ మాసోత్సవాలను శుక్రవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 80 పట్టణాల్లో ఉన్న కార్గో సెంటర్ల ద్వారా 10 కిలోమీటర్ల పరిధిలో డోర్ డెలివరీ చేసేందుకు ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని త్వరితగతని అతి చౌకైన ధరలతో ఉన్న ఈ కార్గో సర్వీస్‌ను ఉపయోగించుకోవాలని శ్రీనివాసరావు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డీపీటీవో ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ ఏఎస్‌కేఎం బాషా, కాకినాడ డిపో అసిస్టెంట్ మేనేజర్ టి.బాలకృష్ణ, పీఆర్వో సీహెచ్ వెంకట్రాజు, అధిక సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు.

అమిత్‌షా రాజీనామా చేయాలి



అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

కాకినాడ లీగల్: పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా తక్షణం తన పదవికి రాజీనామా చేయాలని కాకినాడ న్యాయవాదులు పృథ్వీరాజ్, ప్రసన్నకుమార్, జేవీ రమణ, శ్రీహరి, రాజబాబు, బాబూ రాజేంద్రప్రసాద్ అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలకు నిరసిస్తూ కోర్టు నుండి ర్యాలీగా జెడ్పీ సెంటర్ నుండి ఇంద్రపాలెం వరకు ఆందోళన చేపట్టారు. శుక్రవారం స్థానిక ఇంద్రపాలెం బ్రిడ్జి వద్ద అంబేడ్కర్ విగ్రహం వద్ద న్యాయవాదులు నిరసన తెలిపారు.

సైన్స్ ఫెస్టివల్‌లో విద్యార్థుల ప్రతిభ

- మదర్ థెరిసా విద్యార్థుల ప్రాజెక్టుకు ప్రథమ స్థానం
- జాతీయ స్థాయికి ఎంపిక
- పాఠశాల బృందానికి కలెక్టర్ షణ్మోహన్ అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ షణ్మోహన్

కాకినాడ సిటీ: జాతీయ స్థాయి ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్న గొడారిగుంట హైస్కూల్ విద్యార్థులను కలెక్టర్ షణ్మోహన్ అభినందించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో గొడారిగుంట మదర్‌థెరిసా మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ విద్యార్థులు కలెక్టర్ షణ్మోహన్‌ను కలిసి సైన్స్ ఫెస్టివల్-2024 హేకథాన్ సైన్స్ ప్రాజెక్టు పోటీలలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, సైన్స్ ఉపాధ్యాయుడు కేఎస్సార్ చంద్రారెడ్డిని కలెక్టర్ అభినందించారు. ఈ పోటీకి ఎంపికైన 7 వేల ప్రాజెక్టుల దరఖాస్తులు పరిశీలించి 117 ప్రాజెక్టులను జాతీయ స్థాయికి ఎంపిక చేశారు. వీటిలో ప్లస్-2 కేటగిరీలో మదర్ థెరిస్సా పాఠశాల ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. నగదు బహుమతిగా రూ.30 వేలు గెలుచుకున్నారని, ఎంపికైన ప్రాజెక్టులపై సంబంధిత మంత్రిత్వ శాఖ మరింత పరిశోధన చేస్తుందని సైన్స్ ఉపాధ్యాయులు చంద్రారెడ్డి తెలిపారు. ఈ బహుమతులు అస్సాం సైన్స్ అండ్ టెక్నాలజీ మినిస్టర్, ఇస్రో చైర్మన్ సోమనాథ్, సీఎస్ఐఆర్ డైరెక్టర్ ఎస్.కలైసెల్వి చేతుల మీదుగా ఐఐటీ గౌహతిలో అందుకున్నట్లు చంద్రారెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టు వర్క్ ప్రదర్శించిన విద్యార్థులు గేదెల బిందు (టీం లీడర్), ఆరెళ్ల దీపిక, ఆనల ప్రవల్లికతో పాటు ఇన్‌స్పైర్ నేషనల్-2023 ఢిల్లీకి ఎంపికైన గుత్తుల అనుష్క మెంటార్‌గా వ్యవహరించినట్టు చంద్రారెడ్డి తెలిపారు. ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు 11 సార్లు రాష్ట్ర స్థాయికి, మూడు సార్లు జాతీయ స్థాయి సైన్సు పోటీలలో విజేతలుగా నిలిచారన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం వై.శ్రీనివాస్, ఉపాధ్యాయులు సీహెచ్‌వీ రమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులంతా 'భోజనం' చేయాలి



మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న వినయ్‌మోహన్

కాకినాడ సిటీ: తూరంగి జిల్లా ప్రజాపరిషత్ హైస్కూల్‌ను శుక్రవారం జిల్లా పాఠశాల మధ్యాహ్న భోజన పథక సహాయ సంచాలకుడు వై.వినయ్‌మోహన్ తనిఖీ చేశారు. వంట పదార్థాలను స్వయంగా రుచి చూసి ఉపాధ్యాయులకు సూచనలిచ్చారు. 50 శాతం మంది హైస్కూల్ విద్యార్థులు భోజనం చేయడం లేదన్నారు. మధ్యాహ్న భోజనం ఆవశ్యకతపై తరగతుల వారీగా విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. నూరుశాతం విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠశాల పని తీరును చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కె విజయదుర్గ, పీడీ మాచర్రావు, పి.త్రిమూర్తులు ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్య సాధనకే ప్రజాప్రతినిధులకు శిక్షణ

- ఈఓ పీఆర్డీ శ్రీనివాసరావు



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ అనుపమ

కరప: ప్రజల అవసరాలను గుర్తించి దానికి అనుగుణంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించి, 2025-26 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాల సాధనకు ప్రజాప్రతినిధులు కృషిచేయాలని ఈఓ పీఆర్డీ ఎస్‌వీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. అభివృద్ధికి అందరూ భాగస్వామ్యం వహించాలని అందుకే సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు శిక్షణ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జరిగిందన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ కార్యదర్శులకు ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణ తరగతుల్లో ఆయన వివిధ అంశాలను వివరించి, 9 రకాల థీమ్స్‌పై అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించారు.

ప్రొటోకాల్‌పై అసంతృప్తి

ఈ కార్యక్రమానికి హాజరైన జెడ్పీటీసీ సభ్యుడు యాళ్ల సుబ్బారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ సమావేశం జరిగినా, సదస్సు జరిగినా అధికారులు ప్రోటోకాల్ పాటించడంలేదని, పిలిచినా ప్రోటోకాల్ ప్రకారం స్థానం కల్పించడం లేదని, ఏ పదవీ లేని పార్టీ నాయకులను వేదికపై కూర్చోబెడుతున్నారని ఈ మేరకు ఎంపీడీఓ చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ సుబ్బారావు కోరారు. ఎంపీడీఓ ఎం.అనుపమ మాట్లాడుతూ సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు తగిన గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ఉందని ఈ మేరకు అధికారులకు సూచనలిస్తానని హామీ ఇచ్చారు.

కాకినాడ రూరల్ మండల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు

ఎంపీడీఓ పసుపులేటి సతీష్ 98481 83847

ఎంపీపీ బందిలి విరీష 88977 14834

గ్రామం	ప్రత్యేక అధికారి/సర్పంచ్		కార్యదర్శి	
రమణయ్యపేట	కేఎస్ వరప్రసాద్	91544 09525	జె.నరసింహరావు	98483 33678
వాకలపూడి	కేఎస్ వరప్రసాద్	91544 09525	పి.పాండురంగారావు	98857 63592
వలసపాకల	జి.శ్రీనివాసరావు		ఆర్ఎస్ఎస్ మూర్తి	94404 11936
ఇంద్రపాలెం	ఎంఎస్ఆర్ ఆంజనేయులు	94921 60499	ఎం.శివప్రసాద్	98497 48720
చీడిగ	పసుపులేటి సతీష్	98481 83847	బి.గోవిందరాజులు	99599 94646
తూరంగి	జి.శ్రీనివాసరావు	77022 99660	జేవీ రమణమ్మ	99516 72981
గంగనాపల్లి	గీసాల మహాలక్ష్మి	91606 99909	కర్రి శ్రీనివాసరావు	99495 63418
కొవ్వాడ	కోటిపల్లి ఉమ	99660 97456	జి.చిరంజీవి	99127 77608
కొవ్వూరు	పిల్లి చక్రరావు	98483 98161	ముత్యాల వరలక్ష్మి	98496 52455
నేమాం	రామదేవు సూర్యప్రకాశరావు	97053 89099	ఎల్‌వీఎల్ దేవి	99086 74433
పండూరు	వలవల అమ్మాజీ	98487 54599	ఎం.రామమోహన్‌చౌదరి	93918 30892
పి.వెంకటాపురం	పెంకే లక్ష్మి	99089 09820	ఎండీ స్వస్థల షరీఫ్	89770 61120
పెనుమర్తి	పెంకే ఆనందకుమార్	78935 76090	చిక్కాల వెంకటరమణ	79931 12114
రేపూరు	నక్కా వీరన్న	99482 91614	కె.విజయ ఝాన్సీ	83175 22877
సర్పవరం	శీలం నాగేశ్వరరావు	98487 43953	పి.శ్రీనివాస్	98666 89968
సూర్యారావుపేట	సూరాడ చిన్ని	99126 71919	ఎల్‌వీఎల్ దేవి	63035 74042
తమ్మవరం	గొల్లపల్లి రామస్వామి	98499 98334	బి.రాజేంద్రకుమార్	80088 15021
తిమ్మాపురం	బీవీవీ సత్యనారాయణ	98484 43334	ఎస్.నాగఫణిబాబు	99086 74433

కరప మండల గ్రామ సర్పంచ్‌లు, గ్రామకార్యదర్శులు

ఎం.అనుపమ, ఎంపీడీఓ 9346790319,

పెంకే శ్రీలక్ష్మి, ఎంపీపీ 9908778808

గ్రామం	సర్పంచ్		కార్యదర్శి	
అరట్లకట్ట	గోపి సత్యవేణి	7993605566	వై.రామ్‌జీ	7416299365
జి.భావారం	రొక్కాల గనిరాజు	9502319888	కె.సంతోష్ మహదేవశర్మ	9666731272
గొడ్డటిపాలెం	గోన అనూష	8247395677	పి.త్రిమూర్తులు	9912985999
గొర్రిపూడి	కానూరి రమాదేవి	6301293869	కేఎస్ఎస్ సుధారాణి	9441031469
			ఎస్.వీరబాబు	9959327477
కరప	సాదే ఆశాజ్యోతి	9532066467	యు.నిర్మలాదేవి	9705687699
కొరిపల్లి	పలివెల నాగేశ్వరరావు	9666375249	ఆర్.సుబ్బలక్ష్మి	9640833799
కూరాడ	రావుల సూర్యచంద్రావతి	9014124070	ఎం.దుర్గాప్రసాద్	9494894376
నడకుదురు	దేగల లలితకుమారి	9666566235	వి.గోపాలకృష్ణ	9491369021
			కె.వరిజ	9676476445
పాతర్లగడ్డ	నాగిరెడ్డి ఏసుబాబు	9948445419	పి.సుధాకర్	8309460718
పెదకొత్తూరు	చింతా నాగలక్ష్మి	9848295290	పి.సునీల్	9705804540
పెద్దాపురప్పాడు	బిరుదా సరస్వతి	7993903954	ఎం.వీరభద్రరావు	9248356675
సిరిపురం	నున్న సుజాత	9989417657	డి.దుర్గాభవాని	9491729558
వాకాడ	అడబాల సత్య	9951975888	పి.సునీల్	9705804540
వలసపాకల	వాసంశెట్టి రామారావు	9553395145	ఎం.విజయలక్ష్మి	9912495319
వేళంగి	సవిలే నీలిమ	8790503563	పి.వీరభద్రరావు	7702400927
విజయరాయుడుపాలెం	వి.సీతారామరాఘవ	9182824192	ఎస్.వీరబాబు	9959327477
యండమూరు	మార్శెళ్ల శ్రీనివాసరావు	8688433626	పిఎస్‌వీఆర్ బహ్మానందం	9912697957